క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ



వాజేడు: చలో భద్రాచలం ధర్మయుద్ధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ యువసేన(జేఏసీ) నాయకులు శనివారం పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కొమురంభీం విగ్రహం వద్ద ధర్మయుద్ధ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రాచలంలో ఈ నెల 29న జరిగే ధర్మ యుద్ధ మహాసభకు ఆదివాసీ యువతీ, యువకులు తరలిరావాలని కోరారు. ఆదివాసీ యువసేన నాయకుడు లక్ష్మణ్, నరేష్, సంతోష్, పాపారావు, సమ్మయ్య, వెంకటేష్, సృజన్ తదితరులు ఉన్నారు.

సాగు చట్టాలపై అవగాహన



వెంకటాపురం(ఎం): మండలంలోని నర్సాపూర్ పీఏసీఎస్ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ కార్మిక చట్టాల గురించి, కౌలుదారు చట్టం గురించి రైతులకు వివరించారు. ప్రతీ రైతు భూములు కోనే ముందు భూమిపై ఏమైనా కేసులు ఉన్నాయా.. అప్పులు ఉన్నాయా అనేది చూసుకోని కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాస్ పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీకి నివాళి

భూపాలపల్లి రూరల్: నిజాయితీ, నిస్వార్థతకు ప్రతీక ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా మంత్రిగా పనిచేసిన బాపూజీ తెలంగాణ కోసం ఢిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేసిన మహనీయుడన్నారు. 1969లో మంత్రి పదవిని వదిలి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనమని వివరించారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో బాపూజీ పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు.

విజృంభిస్తున్న జ్వరాలు

- ఒకరికి వస్తే ఇంట్లో అందరికి..
- దగ్గు, జలుబుతో సతమతం



వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న సిబ్బంది(ఫైల్)

వాజేడు: తుపాను ప్రభావంతో వర్షాలు విస్తరంగా కురుస్తున్నాయి. దీంతో మండలంలో వైరల్ ఫీవర్స్ విజృంభిస్తున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నప్పటికీ జ్వరాల తీవ్రత పెరుగుతూనే ఉంది. ముందు జలుబు, దగ్గుతో ప్రారంభమై జ్వరం, ఒంటి నొప్పులతో తీవ్రంగా బాధిస్తోంది. కాగా, మండలంలో మలేరియా, డెంగీ వంటి విషజ్వరాలు లేక పోవడం ఉమశమనాన్నిస్తుంది.

అందరికి జ్వరాలే..

ఒక్కరికి వైరల్ ఫీవర్ వస్తే చాలు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి వస్తుంది. దీంతో చాలా మంది స్థానికంగా ఉన్న ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. కొందరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల పర్యవేక్షణలో వైద్యం చేయించుకుంటున్న వారికి వెంటనే డెంగీ, మలేరియా, టైఫాయిడ్ పరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 16న మండల కేంద్రంలోని జంగాలపల్లికి చెందిన తిమ్మాపురం రవితేజ(30) జ్వరంతో విజయవాడలో వైద్యం పొందుతూ మృతి చెందాడు. దీంతో అధికారులు అప్రమత్తమై వైద్య శిబిరాలు నిర్వహిస్తు వైద్య పరీక్షలు చేస్తున్నారు.

మలేరియా, డెంగీ కేసులు లేవు

ప్రస్తుతం వస్తున్న జ్వరాలు వైరల్ ఫీవర్స్ మాత్రమే. మలేరియా, డెంగీ జ్వరాలు రెండు నెలలుగా మండలంలో లేవు. వైరల్ ఫీవర్స్ కూడా తగ్గుతున్నాయి. జ్వరాల తీవ్రత పూర్తిగా తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

– డాక్టర్ మహేందర్

ఏటీసీని సద్వినియోగం చేసుకోవాలి



వాజేడు: ఏటీసీ కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

వాజేడు: ఏజెన్సీ విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ విద్యార్థి ఏటీసీలో శిక్షణ తీసుకొని ఉద్యోగాలను పొందాలని కోరారు. ఆయన వెంట ఏటూర్ నాగారం ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా, సొసైటీ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, సొసైటీ ఉపాధ్యక్షుడు జగన్నాథరాజు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, విశ్వనాథ ప్రసాద రాజు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తా..

వర్షాలు, గోదావరి వరద మూలంగా మండలంలో నష్ట పోయిన మిర్చి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకు వెళతానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ముంపునకు గురైన మిర్చి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారికి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు.



ఏటూరునాగారం: ఏటీసీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఏపీఓ వసంతరావు

ఏటూరునాగారం: మండలంలోని ఆర్ఐటీఐ కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ఐటీడీఏ ఏపీఓ వసంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీఐలో ఆయా కోర్సుల లో గతంలోలాగా కాకుండా నూతన టెక్నాలజీతో కూడిన శిక్షణ అధ్యాపకులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐటీఐలో విద్యార్థులు చేరి వారి భవిష్యత్‌ను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగన్‌మోహన్‌రెడ్డి, జేడీఎం కొండల్ రావు, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. శనివారం మహిళా ఉద్యోగులు రంగు రంగుల పూలతో బతకమ్మలను పేర్చి కలెక్టర్ కార్యాలయాలని తరలివచ్చారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు దాండియా, కోలాటం, బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించిన టీజీఓ, టీఎన్‌జీఓ సంఘాల సభ్యులను అభినందించారు. గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లాకు హెలికాప్టర్ కేటాయించాలి



మాట్లాడుతున్న రవిగౌడ్

ములుగు రూరల్: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పోర్లుతున్నాయని వరద కారణంగా ప్రాణనష్టం జరుగకుండా ముందస్తుగా జిల్లాకు హెలికాప్టర్ కేటాయించాలని సీపీఎం నాయకుడు గుండబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం మండలంలోని సర్వాపూర్ వద్ద ఉన్న బొగ్గులవాగు ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో గతంలో కురిసిన వర్షాల కారణంగా ప్రాణనష్టం, పశువులు కొట్టుకుపోవడం జరిగిందని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో లోతట్టు గ్రామాల ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బిక్కినేని కొండల్‌రావు, జనగాం కుమార్, వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి



శిక్షణ కార్యక్రమానికి హాజరైన తేజావత్

ములుగు: జిల్లాలో ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బంజారా సేవా సమితి సివిల్ సొసైటీ ఆర్గనైజర్ తేజావత్ జోగురాం నాయక్ పేర్కొన్నారు. శనివారం ములుగు ఏటీడబ్ల్యూఓ కార్యాలయంలో ఆదికర్మయోగి అభియాన్ పథకంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ గిరిజనుల అభివృద్ధి, సంస్థల సాధికారత సాధించడం కోసం బడ్జెట్‌లో 79 వేల కోట్ల రూపాయాలను కేటాయించారన్నారు. ఈ పథకంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ సారథ్యంలో ఐటీడీఏ సౌజన్యంతో జిల్లాలోని 10 మండలాలల్లో ఉన్న గిరిజన గ్రామాల స్థితిగతులను, వారికి ఉన్న సమస్యలను గుర్తించి గ్రామసభల ద్వారా ఆమోదించిన పనులను ఐటీడీఏ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పనుల జాబితాను పంపించినట్లు తెలిపారు. జిల్లాలో వెనుకబడిన కోయగూడెలను, తండాలను అభివృద్ధి చేయడమే ఈ పథకం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కోఆర్డినేటర్ సేన నాయక్, జిల్లా కోఆర్డినేటర్ ధరమ్ సింగ్, జిల్లా కోఆర్డినేటర్ చిన్నబాబు, మండల స్థాయి కర్మయోగిలు రాజు, సురేష్, రాజ్ కుమార్, రవి వర్మ, రాహుల్, కుమారస్వామి, సహాయ యోగిలు రాజెందర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు పైడి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గోవిందరావుపేట: మండలంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక ఎన్నికల్లో (సర్పంచ్, వార్డ్ మెంబర్ల) ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ నాయకుడు ఇరుగు పైడి అన్నారు. శనివారం దళిత సంఘాలు మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పైడి మాట్లాడుతూ.. మండలంలోని 18 గ్రామ పంచాయతీల రిజర్వేషన్ల ప్రక్రియలో ఎస్సీలకు ఒక్క వార్డు మెంబర్, సర్పంచ్ స్థానం కూడా కేటాయించకపోవడం పై చాలా బాధకరమన్నారు. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం మండలంలో ఇంతకుముందు ఉన్న ఎస్సీ రిజర్వేషన్లను తిరిగి అమలు చేయాలని తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ వార్డులను కేటాయించాలని అన్నారు. అనంతరం ఎంపీడీఓ మమతకి దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి సుధాకర్, మడిపెల్లి శ్యాంబాబు, పసుల ముఖేష్, కోగిల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కుండపోత వర్షం

కాటారం: కాటారం, మహాముత్తారం మండలాల్లో శనివారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. వర్షంతో మండలాల్లో ప్రధాన రహదారులు, పంట పొలాలు జలమయంగా మారిపోయాయి. కాటారం మండల కేంద్రం నుంచి మహదేవపూర్ వైపు వెళ్లే జాతీయ రహదారిపై వరదనీరు నిలవడంతో చెరువును తలపించింది. రహదారి వెంట వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పత్తి చేలలో వరదనీరు నిలవడంతో రైతులకు భారీ నష్టం వాటిల్లింది. కాటారం మండల కేంద్రంలో సారయ్య, చిద్నెపల్లిలో సరోజన, అంకుషాపూర్‌లో మల్లయ్యకు చెందిన ఇల్లు వర్షానికి కూలిపోయాయి.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



రాజుపేటలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం దుర్గాదేవిని అన్నపూర్ణదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా రామాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవికి అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావు శర్మ ప్రత్యేక పూజలను నిర్వహించారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా మూడువేల మంది భక్తులు హాజరయ్యారు. అదే విధంగా మండల కేంద్రంలోని స్టార్ యూత్ వద్ద లలితాదేవిగా అమ్మవారిని అలంకరించారు. అనంతరం పుష్పార్చనలను చేపట్టారు.

లలితాదేవి అలంకరణలో అమ్మవారు

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శనివారం లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. మండల కేంద్రంలోని ఉమా చంద్రశేఖరస్వామి ఆలయంలో లలిత పంచమి సందర్భంగా శ్రీ ఉమాదేవి అమ్మవారిని ఆలయ పూజారి నరేష్‌శర్మ లలితాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజుపేట శ్రీ వేణు గోపాలస్వామి ఆలయలం, బోరునర్సాపురంలో ఆరో రోజు అమ్మవారు లలిత త్రిపుర సుందరిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి భవానీమాత మాలధారణ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లక్ష్మీదేవి అలంకణలో

గోవిందరావుపేట: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు మండల పరిదిలోని చల్వాయి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో లక్ష్మీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, పస్రా, గాంధీనగర్, మచ్చాపూర్ గ్రామాలలోని ఆలయాల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



వెంకటాపురం(ఎం)లో..



ఏటూరునాగారంలో..

వెంకటాపురం(ఎం): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరో రోజు లలిత త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చినట్లు అర్చకుడు రఘునాధచార్యులు తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వెంకటేశ్వర ధార్మికమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.



ఏటూరునాగారం: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



మంగపేట: లలితాదేవి అలంకరణలో అమ్మవారు



గోవిందరావుపేట: లక్ష్మీదేవి అలంకరణలో..



బోరునర్సాపురంలో లలిత త్రిపుర సుందరిదేవి అలంకరణలో..

సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లు ఖరారు



వెంకటాపురం(ఎం): వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ప్రకటిస్తున్న ఎంపీడీఓ రాజు



ఏటూరునాగారంలో..



వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(ఎం): మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు, 9 ఎంపీటీసీలకు గాను శనివారం అధికారులు రిజర్వేషన్లను ప్రకటించారు. మండలంలోని పాలంపేట, లింగాపూర్ సర్పంచ్ స్థానాలు అన్ రిజర్వ్‌డ్ జనరల్ కాగా, వెంకటాపూర్, సింగరకుంటపల్లి, రాజేశ్వర్‌రావుపల్లి స్థానాలు జనరల్ మహిళకు, నల్లగుంట, చక్రవర్తిపల్లి, ఇంచెంచెరువుపల్లి స్థానాలు ఎస్టీ జనరల్‌కు, జవహర్‌నగర్, బుర్గుపేట స్థానాలు ఎస్టీ మహిళకు, మల్లయ్యపల్లి, పాపయ్యపల్లి, వెల్తుర్లపల్లి, కేశవపూర్, ఎల్లారెడ్డిపల్లె బీసీ జనరల్‌కు, అడవిరంగాపూర్, నర్సాపూర్, నారాయణగిరిపల్లె, లక్ష్మిపురం బీసీ మహిళకు, లక్ష్మీదేవిపేట, రామాంజాపూర్ ఎస్సీ మహిళకు, తిమ్మాపూర్, నర్సింగాపూర్ ఎస్సీ జనరల్‌గా రిజర్వేషన్లను అధికారులు వెల్లడించారు. మండలంలో 9 ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. వెంకటాపూర్-1 స్థానం ఎస్సీ మహిళ, వెంకటాపూర్-2 స్థానం అన్ రిజర్వ్‌డ్ జనరల్, నల్లగుంట బీసీ మహిళ, లక్ష్మీదేవిపేట-1 బీసీ జనరల్, లక్ష్మీదేవిపేట-2 జనరల్ మహిళ, బుర్గుపేట ఎస్టీ జనరల్, రామాంజాపూర్ ఎస్సీ జనరల్, నర్సాపూర్ బీసీ జనరల్, కేశవపూర్ బీసీ మహిళకు రిజర్వేషన్‌లు కేటాయించినట్లు వెల్లడించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో 23 గ్రామ పంచాయితీ పరిధిలోని వార్డు స్థానాలకు రిజర్వేషన్లను ఎంపీడీఓ రాజు ప్రకటించారు.

మల్లంపల్లిలో..

ములుగు రూరల్: మల్లంపల్లి మండలంలో ఎంపీటీసీల రిజర్వేషన్ ఇలా ఉన్నాయి. మల్లంపల్లి-1-బీసీ మహిళ, మల్లంపల్లి-2 బీసీ జనరల్, భూపాల్‌నగర్-జనరల్ మహిళ, రాంచంద్రాపూర్- జనరల్, కోడిశలకుంట- ఎస్టీ జనరల్‌కు కేటాయించారు. అలాగే సర్పంచ్‌ల రిజర్వేషన్లు మల్లంపల్లి బీసీ మహిళ, పందికుంట, దేవనగర్ బీసీ జనరల్, రాంచంద్రాపూర్-బీసీ మహిళ, గుర్తుర్‌తండా -ఎస్టీ మహిళ, ముద్దునూరుతండా, శివతండా-ఎస్టీ జనరల్, మహ్మద్ గౌస్‌పల్లి ఎస్సీ జనరల్, కొడిశలకుంట జనరల్ మహిళ, శ్రీనగర్ జనరల్‌గా కేటాయించారు.

గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట: జెడ్పీటీసీ స్థానానికి బీసీ మహిళాగా రిజర్వేషన్ కల్పించగా, ఎంపీపీ స్థానానికి బీసీ జనరల్ గా రిజర్వేషన్ కల్పించారు. మండలంలోని 9 ఎంపీటీసీ స్థానాలకు మరియు 18 గ్రామ పంచాయితీ సర్పంచ్ ల స్థానాలకు 2025 ఎన్నికల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఎంపీటీసి స్థానాల వివరాలు ఇలా ఉన్నాయి. పస్రా 1 ఎస్టీ జనరల్, పస్రా 2, గోవిందరావుపేట-1 బీసీ మహిళ, పస్రా3, చల్వాయి2 బీసీ జనరల్, గోవిందరావుపేట 2 ఎస్టీ మహిళ, చల్వాయి 1 ఎస్సీ జనరల్, లక్నవరం అన్ రిజర్వ్‌డ్ పురుషులు, లక్ష్మీపురం అన్‌రిజర్వ్‌డ్ మహిళగా అధికారులు ప్రకటించారు. మండలంలోని 18 గ్రామ పంచాయితీలకు సర్పంచుల స్థానాల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. మచ్చాపూర్ జనరల్, బుస్సాపూర్, గోవిందరావుపేట, రాఘవపట్నం, కోటగడ్డ, లక్ష్మీపూర్, పస్రా నాగారం, బాలాజీ నగర్, ముత్తాపూర్ ఎస్టీ జనరల్, చల్వాయి, రంగాపూర్, సోములగడ్డ, లక్నవరం, పాపయ్యపల్లి, రాంనగర్, కర్లపల్లి, గాంధీనగర్, మొట్లగూడెం ఎస్టీ మహిళాగా అధికారులు ప్రకటించారు.

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం: మండలంలోని 12 గ్రామ పంచాయతీలోని సర్పంచ్‌ల స్థానాలను మండల పరిషత్ అధికారులు శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఖరారు చేశారు. అల్లంవారిఘణపురం, కొండాయి, శివాపురం, చెల్పాక ఎస్టీ మహిళా, ముళ్లకట్ట, చిన్నబోయిపల్లి, షాపెల్లి, కోయగూడ ఎల్లాపురం ఎస్టీ జనరల్, రొయ్యూర్ ఎస్సీ జనరల్, ఏటూరునాగారం బీసీ జనరల్, రామన్నగూడెం బీసీ మహిళా, శంకరాజుపల్లి జనరల్ మహిళాగా రిజర్వేషన్లను ఖరారు చేశారు. మండలంలో 12 జీపీలు రిజర్వేషన్లు పూర్తికాగా, 114 వార్డు సభ్యుల రిజర్వేషన్లను కూడా పూర్తి చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు.

వెంకటాపురం(కె): మండలంలోని 18 పంచాయతీల్లో పంచాయతీ వార్డు సభ్యుల రిజర్వేషన్‌ను అధికారులు డ్రా పద్ధతిలో శనివారం ఎంపిక చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులను సమక్షంలో వార్డు సభ్యుల రిజర్వేషన్‌ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, జనార్దన్, రాజకీయ పార్టీల నాయకులు గ్యానం వాసు, ముదుంబా శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం: మండల పరిధిలో బుట్టాయిగూడెం జనరల్, గుర్రేవుల బీసీ మహిళ, ముప్పనపల్లి ఎస్టీ జనరల్, రాజన్నపేట ఎస్టీ మహిళ, ఏటూరు. బీసీ. జనరల్‌గా కేటాయించారు. సర్పంచ్‌ల స్థానాలకు చెందిన రిజర్వేషన్లు తుపాకులగూడెం, ఏటూరు, రాజన్నపేట ఎస్టీ మహిళ, లక్ష్మీపురం బీసీ జనరల్, గుర్రేవుల ఎస్సీ జనరల్, ముప్పనపల్లి ఎస్సీ మహిళ, సర్వాయి, కంతనపల్లి, ఐలాపూర్ ఎస్టీ జనరల్, బుట్టాయిగూడెం జనరల్, చింతగూడెం బీసీ మహిళగా ప్రభుత్వం విడుదల చేసింది.

వాజేడులో..

వాజేడు: మండలంలోని సర్పంచ్ రిజర్వేషన్ల వివరాలు.. అయ్యవారిపేట, చింతూరు, ధర్మవరం, దూలాపురం, కొంగాల, మొరుమూరు, నాగారం, పేరూరు గ్రామ పంచాయతీలు ఎస్టీ జనరల్ (మహిళ/పురుషులు)గా రిజర్వేషన్ అయ్యాయి. చంద్రుపట్ల, చీకుపల్లి, చెరుకూరు, ఏడ్జెర్లపల్లి, గుమ్మడి దొడ్డి, కృష్ణాపురం, పెద్ద గొళ్లగూడెం పూసూరు, టేకులగూడెం ఎస్టీ మహిళ అభ్యర్థులకు కేటాయించారు. ఎంపీటీసీ రిజర్వేషన్లు.. చెరుకూరు ఎస్టీ జనరల్, చింతూరు, పేరూరు ఎస్టీ మహిళ, ఏడ్జెర్లపల్లి ఎస్టీ జనరల్, నాగారం, మొరుమూరు అన్ రిజర్వ్‌డ్ జనరల్, కృష్ణాపురం అన్ రిజర్వ్‌డ్ మహిళ, జెడ్పీటీసీ బీసీ జనరల్‌కు రిజర్వ్ కాగా ఎంపీపీ ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ అయింది.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చిట్యాల: అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ యువజన సంఘం ఆవిర్భావించి 48 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించినట్లు తెలిపారు. గ్రామాలలో అంబేడ్కర్ సంఘాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.